క్లుప్తంగా

సీఎం సహాయనిధితో నిరుపేదలకు భరోసా



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

మల్యాల: సీఎం సహాయనిధి నిరుపేదలకు భరోసా ఇస్తోందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 12మంది లబ్ధిదారులకు రూ.4,70,500 విలువైన చెక్కులను ఎమ్మెల్యే రవిశంకర్ పంపిణీ చేశారు.

పేదలకు అండగా రాష్ట్ర ప్రభుత్వ పథకాలు



చెక్కు అందజేస్తున్న డాక్టర్ సంజయ్

కోరుట్ల: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు నిరుపేదలకు అండగా నిలుస్తున్నాయని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. 55మందికి కల్యాణలక్ష్మి చెక్కులు, 11 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య, వైస్‌చైర్మన్ పవన్, జెడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, ఎంపీపీ తోట నారాయణ, రైతుబంధు జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావు, బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షుడు అన్నం అనిల్, దారిశెట్టి రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

రాయికల్: పట్టణంలో 25న చేపట్టే సీపీఐ ప్రజాచైతన్య యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం జిల్లా కార్యదర్శి వెన్న సురేశ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల సాధన కోసం సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాచైతన్య యాత్ర 25న రాయికల్‌కు చేరుతుందని, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. చెన్న విశ్వనాథం, సుతారి రాములు, బాపురపు వెంకటి పాల్గొన్నారు.

హోటళ్లలో పరిశుభ్రత ప్రమాణాలు పాటించాలి



కవర్లను స్వాధీనం చేసుకుంటున్న సిబ్బంది

మెట్‌పల్లి: హోటళ్లలో పరిశుభ్రత ప్రమాణాలు పాటించాలని కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్ సూచించారు. ఈ మేరకు పట్టణంలోని పలు హోటళ్లలో బుధవారం సిబ్బందితో కలిసి ఆయన తనిఖీ చేశారు. కొన్నిచోట్ల కవర్లను స్వాధీనం చేసుకున్నారు. కూరగాయల మార్కెట్‌లో కూడా తనిఖీలు జరిపి కవర్లను స్వాధీనం చేసుకున్నారు. సిబ్బంది రత్నాకర్, ముజీబ్, విష్ణు, పున్నం, నరేశ్ ఉన్నారు.

ఆలయ వార్షికోత్సవం



వార్షిక వేడుకల్లో నాయకులు

కోరుట్ల: పట్టణంలోని అంబేడ్కర్ నగర్‌లో గల శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయ వార్షిక వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ పవన్, బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు అన్నం అనిల్, దారిశెట్టి రాజేశ్, కౌన్సిలర్లు బలిజ పద్మ, బద్ది సుజాత, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, నాయకులు చిట్యాల కరుణాకర్, సాయికృష్ణ, సురేశ్, లచ్చయ్య, సురేందర్ పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులు ప్రారంభం

కథలాపూర్: మండలంలోని భూషణరావుపేటలో ప్రభుత్వ పాఠశాల ఏరియాలో డ్రైనేజీ పనులను బుధవారం ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. మండల పరిషత్ కోటాలో రూ.2లక్షలు మంజూరైనట్లు అధికారులు తెలిపారు. పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, ఎంపీపీ జవ్వాజి రేవతి, జెడ్పీటీసీ భూమయ్య, సర్పంచ్ కూన సులోచన, ఎంపీటీసీ కొండ ఆంజనేయులు, నాయకులు పాల్గొన్నారు.

నీటికష్టాలు.. ఇంకెన్నాళ్లు?

- భగీరథ కనెక్షన్ ఇచ్చి ఆరునెలలు అవుతున్నా.. అందని నీరు
- నిర్లక్ష్యంలో అధికారులు
- తాగునీటికి తిప్పలు పడుతున్న పలు వార్డుల ప్రజలు



ఈ చిత్రంలో కనిపిస్తున్న నల్లా 12వ వార్డు శివారులో ఓ ఇంట్లోనిది. ఆరునెలల క్రితం మిషన్ భగీరథ నీటి కోసం దీన్ని ఏర్పాటు చేశారు. కానీ అధికారులు ఇంతవరకు నీటిని సరఫరా చేయడం లేదు. దీంతో ఈ కాలనీలోని చాలా మంది ప్రజలు తాగునీటిని కొనుక్కుంటున్నారు. నల్లాల ఏర్పాటుతో తాగునీటి కష్టాలు తొలుగుతాయని ఆశపడ్డ వారికి నిరాశ ఎదురవుతోంది. ఈ ఒక్క వార్డులోనే కాదు.. చాలా వార్డుల్లో ఇదే పరిస్థితి నెలకొంది. నల్లాలు ఏర్పాటు చేసిన అధికారులు నీటిని మాత్రం సరఫరా చేయడం లేదు.



మిషన్ భగీరథ పథకం కింద నిర్మించిన వాటర్ ట్యాంక్

మెట్‌పల్లి: ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడం కోసం ప్రభుత్వం మిషన్ భగీరథ పథకానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఇంటింటికీ భగీరథ నీటిని సరఫరా చేస్తున్నామని ప్రకటించింది. కానీ అధికారుల నిర్లక్ష్యంతో మెట్‌పల్లిలో వందలాది ఇళ్లకు ఇంకా భగీరథ నీరు అందడం లేదు. పట్టణానికి భగీరథ కింద ప్రభుత్వం సుమారు రూ.40కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో స్టోరేజీ ట్యాంకుల నిర్మాణంతో పాటు పైపులైన్ల ఏర్పాటు, ఇంటింటికీ నల్లా కనెక్షన్లు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించారు.

ప్రస్తుతం కొన్నిచోట్ల స్టోరేజీ ట్యాంకులు పూర్తి కాగా, మరికొన్ని చోట్ల పనులు తుది దశలో ఉన్నాయి. అలాగే ప్రతి వార్డులో పైపులైన్‌తో పాటు ఇళ్లకు నల్లా కనెక్షన్ పనులను పూర్తి చేశారు. ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బాలో ఏర్పాటు చేసిన వాటర్ గ్రిడ్ నుంచి పైపులైన్ ద్వారా పట్టణంలోని స్టోరేజీ ట్యాంకులకు నీటిని తరలిస్తున్నారు. వాటి నుంచి నల్లాల ద్వారా ఇళ్లకు సరఫరా చేస్తున్నారు. అయితే ఇంకా 11వ వార్డులోని వెంకట్రావ్‌పేట, 12వ వార్డులోని టీచర్స్ కాలనీ, 7వ వార్డులోని హన్మాన్‌నగర్, 13వ వార్డులోని బాలకృష్ణనగర్‌తో పాటు 8వ, 23వ వార్డుల్లోని పలు కాలనీలకు భగీరథ నీరు అందడం లేదు.

ప్రజలకు తొలగని కష్టాలు..

భగీరథ నీరు సరఫరా కాకపోవడంతో చాలా కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని కాలనీల్లో వేసవిలో బోర్లు ఎండిపోతున్నాయి. నల్లాల ద్వారా నీరు సరఫరా అయితే వారికి ఇబ్బందులు ఉండవు. కానీ ఇది జరగకపోవడంతో వేసవిలో ఆయా కాలనీల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ప్రతినెలా జరిగే మున్సిపల్ సమావేశాల్లో పలువురు కౌన్సిలర్లు భగీరథ నీరు సరఫరా చేయాలని కోరుతున్నారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సైతం ఇంటింటికీ భగీరథ నీరు ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచిస్తున్నారు. అయినా వారు ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలకు నీటి కష్టాలు తప్పడం లేదు.

భగీరథ నీరు రావడం లేదు



మా ఇంటికి కొన్ని నెలల క్రితం నల్లా కనెక్షన్ ఇచ్చారు. ఇంతవరకు భగీరథ నీటిని సరఫరా చేయడం లేదు. వేసవిలో బోరు నుంచి తగినంత నీరు రాదు. నల్లా నీరు వస్తే ఇబ్బందులు తప్పుతాయి. అధికారులు భగీరథ నీటిని అందించేలా చూడాలి.

– భీమ్‌శెట్టి, వెంకట్రావ్‌పేట

చర్యలు తీసుకుంటున్నాం



పట్టణంలో దాదాపుగా ప్రతి ఇంటికీ నల్లా కనెక్షన్లు ఇచ్చినం. డబ్బా గ్రామంలోని వాటర్ గ్రిడ్ వద్ద నెలకొన్న సమస్యతో పూర్తిస్థాయిలో మిషన్ భగీరథ నీరు ఇవ్వలేక పోతున్నం. ఆ సమస్య పరిష్కారం కాగానే ప్రతి ఇంటికి నీరు అందేలా చూస్తాం. వేసవిలో ఎక్కడైనా నీటి సమస్య తలెత్తితే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటాం.

– అరుణ్‌కుమార్, ఏఈ

బీఆర్ఎస్ హయాంలో రైతులకు మేలు



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి: బీఆర్ఎస్ హయాంలో రైతులకు అన్నివిధాలుగా ఎంతో మేలు జరుగుతోందని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. ఈ మేరకుక మండలంలోని ఆత్మకూర్, ఆత్మనగర్, తండా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఆర్డీవో వినోద్‌కుమార్, ఎంపీపీ మారు సాయిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నవీన్‌రెడ్డి, సర్పంచ్‌లు చౌట్‌పల్లి లావణ్య, జరుపుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు సమర్థంగా నిర్వహించాలి

మల్లాపూర్: ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సూచించారు. ఈ మేరకు బుధవారం మండలంలోని చిట్టాపూర్‌లో పీఏసీఎస్, సెర్ప్(ఐకేపీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి తేమశాతాన్ని పరిశీలించారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీపీ కాటిపెల్లి సరోజన, వైస్ ఎంపీపీ గౌరు నాగేష్, తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో రాజశ్రీనివాస్, ఏవో లావణ్య, ఐకేపీ ఏపీఎం రాజేశ్, పీఏసీఎస్ చైర్మన్ నేరేళ్ల మోహన్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు దేవ మల్లయ్య, మండల అధ్యక్షుడు కొమ్ముల జీవన్‌రెడ్డి, గ్రామ కన్వీనర్ నూతుల లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, సర్పంచ్ కడకుంట్ల సాయికుమార్, ఎంపీటీసీ మైస లక్ష్మి, ఉపసర్పంచ్ నవీన్, నాయకులు ఆదిరెడ్డి, నర్సారెడ్డి, ఐకేపీ సీఏ సరిత పాల్గొన్నారు.

పిల్లలకు ఆటపాటలతో బోధించాలి



కార్డులు చూపిస్తున్న సూపర్‌వైజర్ ప్రతిభ

ఇబ్రహీంపట్నం: పిల్లలకు ఆట, పాటలతో బోధిస్తే అర్థమవుతుందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ప్రతిభ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యత కార్యక్రమం నిర్వహించారు. అసైన్‌మెంట్ కార్డుల రూపంలో తయారు చేసిన కార్డులను చూపించారు. అంగన్‌వాడీలు ఇందిర, ప్రమీల, రమాదేవి, మంజుల, రాజకళ, భాగ్యలక్ష్మి, రాధ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦11 మందిపై కేసు నమోదు

సారంగాపూర్: మండలంలోని పెంబట్లలో మత ప్రచారం చేస్తున్న వారిపై దాడి చేసి వారి వస్తువులను ధ్వంసం చేసిన 11 మందిపై బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై మనోహర్‌రావు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి పెంబట్లలో పెట్రోల్ పంపు వద్ద ఓ మతానికి సంబంధించిన వారు వేదిక ఏర్పాటు చేసుకుని, కార్యక్రమం నిర్వహిస్తుండగా అదే గ్రా మానికి చెందిన రెంటం జగదీశ్‌తో పాటు మరో 10 మంది అక్కడికి చేరుకుని ప్రచార సామగ్రి మైక్, ఆంప్లిఫైర్, కుర్చీలు ధ్వంసం చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

✦విద్యార్థులకు రాగిజావ

రాయికల్: మండలంలోని తాట్లవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాగిజావ పంపిణీ చేశారు.

✦వైద్యులకు సన్మానం

జగిత్యాలరూరల్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన డాక్టర్లను బుధవారం మండలంలోని హబ్సీపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సన్మానించారు.

✦ఈజీఎస్ సోషల్ ఆడిట్ గ్రామసభలు

పెగడపల్లి: మండలంలోని రెండు గ్రామాల్లో ఈజీఎస్ సామాజిక తనిఖీ, సోషల్ ఆడిట్ గ్రామసభలు జరిగాయి. మండలంలోని నామాపూర్, రామభద్రునిపల్లి గ్రామాల్లో 2020 జనవరి నుంచి 31 మార్చి 2023 వరకు జరిగిన పనులపై క్షేత్రస్థాయిలో సిబ్బంది సోషల్ ఆడిట్ చేశారు. కాగా బుధవారం జరిగిన గ్రామసభలో కూలీల వేతనాల చెల్లింపులు, పాల్గొన్న కూలీల సంఖ్య వివరాలను వెల్లడించారు. సర్పంచులు కరుణాకర్‌రెడ్డి, ప్రత్యేక అధికారులు కృష్ణచైతన్య, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఏపీవో వేణు పాల్గొన్నారు.

✦బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం

కోరుట్ల: బార్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన బద్ది నర్సయ్యతో పాటు కార్యవర్గాన్ని బుధవారం మండల దళిత సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు కొంపెల్లి సురేశ్, ప్రధాన కార్యదర్శి బైరి విజయ్‌ను ఘనంగా సన్మానించారు.

✦అంగన్‌వాడీలో ప్రిస్కూల్ డే వేడుకలు

కథలాపూర్: మండలంలోని దుంపేటలో అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రిస్కూల్ డే వేడుకలు బుధవారం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, సర్పంచ్ అంబటి లత, అంగన్‌వాడీ టీచర్లు సునీత, నాగమణి పాల్గొన్నారు.

రాయికల్: మండలంలోని ఇటిక్యాలలో అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం ప్రిస్కూల్ డే వేడుకలు నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పార్వతి, సుజాత, బుజ్జమ్మ, సువర్ణ, అనురాధ పాల్గొన్నారు.

✦వడ్డీలేని రుణాల నిధులు ఖాతాల్లో జమ

కోరుట్లరూరల్: మండలంలోని పైడిమడుగులో గల మహిళా సంఘాలకు మంజూరైన వడ్డీలేని రుణాలను ఆయా సంఘాల బ్యాంకుఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. ఈ మేరకు ఆయా సంఘాల మహిళా లీడర్లకు సర్పంచ్ దమ్మ భీమారెడ్డి బుధవారం ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. గ్రామంలో రుణాలు పొందిన మహిళా సంఘాలకు రూ.15లక్షల వడ్డీలేని రుణాల నిధులు విడుదలయ్యాయని సర్పంచ్ భీమారెడ్డి తెలిపారు. ఎంపీటీసీ మాధురి, సింగిల్ విండో చైర్మన్ జగన్‌మోహన్‌రావు పాల్గొన్నారు.

డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపక బృందం

జగిత్యాల: శాతవాహన యూనివర్సిటీ వారు బుధవారం ప్రకటించిన డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాల్లో నలంద విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. డేటా సైన్స్ విభాగంలో అఖిల, అక్షయ 9.47 జీపీఏ సాధించగా 14 మంది విద్యార్థులు 9కి పైగా జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేశ్, వైస్ ప్రిన్సిపాల్ సురేశ్, అకడమిక్ కో–ఆర్డినేటర్ నరేందర్‌రెడ్డి అభినందించారు.

'రామకృష్ణ' విద్యార్థులు



ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

కోరుట్ల: పట్టణంలోని రామకృష్ణా డిగ్రీ కళాశాల విద్యార్థులు మొదటి సెమిస్టర్ ఫలితాల్లో ప్రతిభ చాటారు. ఈ మేరకు మంగళవారం ప్రకటించిన ఫలితాల్లో బీకాంలో గెల్లె కావ్య 9.38 జీపీఏ, జీకూరి తనూజ 9.25జీపీఏ, రాజ్ పురోహిత్ నిఖిత 9.07 జీపీఏ సాధించారు. బీఎస్సీలో తోట రచన 9.17జీపీఏ, కొండూరి పూజ 9.02 జీపీఏ సాధించారు. విద్యార్థులను కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్ హరిప్రియ, ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణకుమార్ అభినందించారు.

మానవ అక్రమ రవాణా నియంత్రణపై శిక్షణ

ధర్మపురి: ధర్మపురిలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మానవుల అక్రమ రవాణా నియంత్రణపై శిక్షణ తరగతులను ప్రారంభించారు. శిశు సంక్షేమశాఖ ధర్మపురి వారి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. కార్యక్రమానికి ఎంపీపీ చిట్టిబాబుతో పాటు ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ సంస్థ సీనియర్ కోఆర్డినేటర్ నరేశ్ హాజరయ్యారు. మహిళలు ఎక్కువగా అక్రమ రవాణాకు గురవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది శ్రావ్య, వినోద్, సూపర్‌వైజర్లు శైలజ, కుసుమ, నీలిమ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడొచ్చు



అవగాహన కల్పిస్తున్న వైద్యులు

రాయికల్: సీపీఆర్‌తో ఆపద సమయంలో ప్రాణాలు కాపాడొచ్చని ఎస్సై కిరణ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు బుధవారం పట్టణంలో ప్రమాదాల సమయంలో ప్రాణాలు కాపాడటంపై కానిస్టేబుళ్లకు, డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు, ప్రమాద ఘటనల్లో సీపీఆర్ ప్రక్రియ చాలా కీలకంగా పనిచేస్తుందని, ఈ ప్రక్రియ ద్వారా ప్రాణాలు కాపాడొచ్చని ఈఎంఆర్ఐ ప్రతినిధి సుమన్ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు సేఫ్టీ ఆర్ఐ ప్రతాప్, కౌన్సిలర్లు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

రంజాన్ పండగ పవిత్రమైంది



ఇఫ్తార్ విందులో జీవన్‌రెడ్డి, మధుయాష్కి

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని రూబీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పండుగ పవిత్రమైందన్నారు.

యూసుఫ్‌నగర్‌లో ఇఫ్తార్ విందు

కోరుట్లరూరల్: మండలంలోని యూసుఫ్‌నగర్‌లో ఎంపీటీసీ గుగ్గిళ్ల ప్రియాంక ఆధ్వర్యంలో ముస్లింలకు బుధవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అనంతరం రంజాన్ కానుకలు అందజేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ల సురేశ్‌గౌడ్, రజాక్, కొద్దూర్, జఫీర్, జాఫర్, షాదుల్లా, లబ్బుల్లా పాల్గొన్నారు.

విధి నిర్వహణలో సేవలకు ఎస్పీ ప్రశంస



ప్రశంసాపత్రాలు అందుకుంటున్న ఎస్సైలు భాస్కర్, మనోహర్‌రావు, మల్యాల బ్లూ కోల్ట్స్ టీమ్

కోరుట్ల: విధి నిర్వహణలో సేవలకు గుర్తింపుగా కోరుట్ల ఎస్సై చిర్ర సతీశ్‌కుమార్‌కు ఎస్పీ భాస్కర్ బుధవారం ప్రశంసా పత్రం అందజేశారు. మెట్‌పల్లి డీఎస్పీ రవీందర్ రెడ్డి ఉన్నారు. సారంగాపూర్

ఎస్సైకి అభినందనలు

సారంగాపూర్: విధి నిర్వహణతో పాటు, పోలీస్‌స్టేషన్ నిర్వహణ తీరు భేష్ ఉందని పేర్కొంటూ ఎస్పీ భాస్కర్ సారంగాపూర్ ఎస్సై మనోహర్‌రావును బుధవారం అభినందించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల నిర్వహణ, రికార్డుల నిర్వహణ ఇతర పోలీస్ కార్యక్రమాలు ఉత్తమంగా ఉన్నాయని సారంగాపూర్ ఎస్సైకి ప్రశంసాపత్రం అందించారు. డీఎస్పీ ప్రకాష్, సీఐ అరీఫ్ అలీఖాన్ ఉన్నారు.

మల్యాల బ్లూకోల్ట్స్ టీమ్‌కు..

మల్యాల: మండలంలోని బ్లూకోల్ట్స్ టీం హెడ్ కానిస్టేబుల్ కనుకయ్య, కానిస్టేబుల్ తిరుపతి గౌడ్‌ను బుధవారం ఎస్పీ భాస్కర్ రివార్డుతో అభినందించారు. రైలు కింద పడి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించిన సిరిగిరి కవితను బ్లూకోల్ట్స్ టీమ్ సకాలంలో స్పందించి, కాపాడినందుకు ఎస్పీ కానిస్టేబుళ్లను అభినందించారు. మల్యాల సీఐ రమణమూర్తి, ఎస్సై మంద చిరంజీవి పాల్గొన్నారు.

అన్నివర్గాల ప్రజలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం



కానుకలు అందజేస్తున్న చైర్మన్ శ్రీనివాస్

జగిత్యాల: అన్నివర్గాల ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వం మైనార్టీ ప్రజలకు ఏర్పాటు చేసిన రంజాన్ తోఫా దుస్తులను ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఆదేశాల మేరకు అందజేశారు. కౌన్సిలర్ క్యాదాసు నవీన్, సదర్‌రాజ్ మహ్మద్, ఖలీల్‌బాయి పాల్గొన్నారు.

కోరుట్లరూరల్: ముస్లింలకు రంజాన్ కానుకలను బుధవారం జెడ్పీటీసీ దారిశెట్టి లావణ్య మాదాపూర్‌లో అందజేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పట్టణంలోని 24వ వార్డులో బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల మనోహర్ బుధవారం రంజాన్ కానుకలు అందజేశారు. యూత్ ప్రధాన కార్యదర్శి పుప్పాల నాగరాజు, నాయకులు భారీ, శంషుద్దీన్, ఫిరోజ్, పర్వేజ్, సమీర్, షారుఖ్ పాల్గొన్నారు.

పెగడపల్లి: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పలువురు ముస్లింలకు ఎంపీపీ శోభ రంజాన్ కానుకలు పంపిణీ చేశారు. తహసీల్దార్ కృష్ణచైతన్య, సర్పంచ్ శ్రీనివాస్, ఆర్బీఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు రహీం, బీఆర్ఎస్ నాయకులు సురేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, వెంకన్న, స్వామి, సంజీవరెడ్డి, తిరుపతి, నాయకులు షేక్ షకీల్, జానీపాష, ఇస్లామొద్దీన్ పాల్గొన్నారు.

రాయికల్: రాయికల్ ముస్లిం సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వం మంజూరు చేసిన రంజాన్ కిట్లను బుధవారం మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు చేతుల మీదుగా పంపిణీ చేశారు. వైస్ చైర్మన్ రమాదేవి, కౌన్సిలర్ అన్వరిబేగం, సెంట్రల్ ముస్లిం కమిటీ అధ్యక్షుడు ముస్తాక్ అహ్మద్, మున్ను, సెక్రటరీ అబ్దుల్‌మొబిన్, నాయకులు మంజూర్‌ఖాన్, మహ్మద్ షాకీర్, నజీర్, జలీల్ పాల్గొన్నారు.

పదిరోజులుగా మిషన్ భగీరథ నీళ్లు బంద్

కథలాపూర్: మండలంలోని 19 గ్రామాలకు పదిరోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో ప్రజలు నీటికోసం తల్లడిల్లుతున్నారు. ఇంటింటికీ నల్లానీరు అందించేందుకు ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఆయా గ్రామాల్లోని ప్రజలు నల్లానీళ్లు రావడంలేదని తాగునీటి సరఫరాలశాఖ అధికారుల దృష్టికి ఫోన్ ద్వారా తీసుకెళ్లినా.. పట్టించుకోలేదని వారు వాపోయారు. అసలే ఎండాకాలం.. నీళ్లు లేక కనీస అవసరాలు తీర్చుకోవడానికి తిప్పలు పడుతున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని అన్ని గ్రామాల ట్యాంకులను నింపేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా అగ్రహారం నుంచి పైపుల ద్వారా సరఫరా చేస్తారు. సమస్య ఎక్కడ ఉందో గానీ మండలంలోని గ్రామాలకు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోయింది. 10రోజులుగా నల్లా నీళ్లు రాకున్నా.. పట్టించుకునేవారు లేకపోవడంపై అధికారుల తీరుపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ పథకం నీళ్లు రావడంలేదని బుధవారం ఆయా గ్రామాల నుంచి కథలాపూర్ ఎంపీవో గంగాధర్‌కు ఫిర్యాదులు రావడంతో అప్రమత్తమయ్యారు. భగీరథ అధికారులతోపాటు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడారు. అన్ని గ్రామాలకు నల్లానీరు అందేలా చూడాలని, పనుల్లో నిర్లక్ష్యం చేయొద్దని ఎంపీవో గంగాధర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

వరికోత సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

మల్లాపూర్: వరికోత సమయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి సాయిప్రియ సూచించారు. ఈ మేరకు బుధవారం మండలంలోని చిట్టాపూర్‌లో పీఏసీఎస్ చైర్మన్ నేరేళ్ల మోహన్‌రెడ్డితో కలిసి వరి పంటలను ఆమె పరిశీలించారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



ధాన్యం కొనుగోళ్లు ప్రారంభిస్తున్న రాజసుమన్

గొల్లపల్లి: పీఏసీఎస్ ఆధ్వర్యంలో గొల్లపల్లి మార్కెట్ యార్డుతో పాటు, రాఘవపట్నం, గంగాదేవిపల్లి, అగ్గిమల్ల, గుంజపడుగు, రాపల్లి, ఇబ్రాజీపల్లి, అబ్బాపూర్, వెన్గుమట్ల, శ్రీరాముపల్లిలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ రాజసుమన్ ప్రారంభించారు.

కథలాపూర్ మండలంలో..

కథలాపూర్: మండలంలోని పెగ్గెర్ల, భూషణరావుపేట, ఊట్‌పెల్లి, చింతకుంట, రాజారాం తండా, దుంపేట గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ జవ్వాజి రేవతి, జెడ్పీటీసీ నాగం భూమయ్య, ఏఎంసీ చైర్పర్సన్ గుండారపు సౌజన్య, ఏపీఎం నరహరి, సర్పంచ్ కూన సులోచన, ఎంపీటీసీలు ఆంజనేయులు, బాలు, మార్కెట్ డైరెక్టర్లు శ్రీనివాస్, మహేందర్, శేఖర్‌రెడ్డి, ఏజీబీ మహేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి మండలంలో..

ధర్మపురి: రైతులు పండించిన ధాన్యంలో తేమ 17శాతం ఉండేలా చూసుకొని కేంద్రానికి తీసుకురావాలని ఎంపీపీ చిట్టిబాబు కోరారు. మండలంలోని జైనా, దమ్మన్నపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్, జైనా పీఏసీఎస్ చైర్మన్ సొల్లు నరేశ్, సర్పంచ్‌లు మహేశ్, పులిశెట్టి మల్లేశం, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు భీమన్న, ఎంపీటీసీ తోడేటి గంగాధర్, సీఈవో సాగర్‌రావు పాల్గొన్నారు.